మేమున్నామంటూ..

- వరద బాధితులకు నిత్యావసరాలు, ఇతర వస్తువుల పంపిణీ
- ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్న పలువురు

భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులకు పలువురు ఆపన్నహస్తం అందించారు. ఎవరికి తోచిన సాయం వారు అందిస్తూ ఔదార్యాన్ని చాటుకున్నారు. కొందరు నిత్యావసరాలు, మరికొందరు ఇతర వస్తువులను ఆపదలో ఉన్నవారికి అందించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ఖమ్మంమయూరిసెంటర్: మున్నేరు వరదలతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు రూ.2.30 లక్షల విలువైన నిత్యవసరాల కిట్లను సోమవారం పంపిణీ చేశారు. నగరంలోని 46, 30, 4, 17, 34 డివిజన్ల పరిధిలో 270 కుటుంబాలకు ఈ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు ముక్కాల కమల, కన్నం వైష్ణవీప్రసన్న, దండ జ్యోతిరెడ్డి, కోడి లింగయ్య, బొల్లేపల్లి విజయ్, సారిక రాము, మధు, మేడిదెల మల్లేశ్, ఎడెల్లి భిక్షం, సుబ్బాచారి తదితరులు పాల్గొన్నారు. కాగా, ‘నా ఖమ్మం కోసం.. నేను’ సేవా కార్యక్రమంలో భాగంగా 58 డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత రూ.55 వేల విలువ చేసే 10 క్వింటాళ్ల బియ్యంను అందజేశారు. సోమవారం కార్పొరేటర్ శ్వేత తండ్రి దోరేపల్లి శ్రీనివాస్ బియ్యంను మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.


సరుకుల సంచి అందిస్తున్న పగడాల నాగరాజు


కలెక్టర్‌తో దోరేపల్లి శ్రీనివాసరావు తదితరులు

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో..


సామగ్రి పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని బురద రాఘవపురం, రంగనాయకుల గుట్ట ప్రాంతాలకు చెందిన 100 కుటుంబాలకు సోమవారం గుట్టలబజార్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. వరద బాధితులకు ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగులు బియ్యం, నూనె, పంచదార, కంది పప్పు, ఉల్లిపాయలు, కారం, పసుపు వంటి నిత్యావసరాల ప్యాకెట్లను సోమవారం అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేశ్‌కుమార్, శ్రీనివాసరావు, రంజిత్, శ్రీనివాసరావు, సదా, రమేశ్, మునీర్, మధు, చందర్, కార్తీక్, విజయ, లక్ష్మీ, లక్ష్మయ్య పాల్గొన్నారు.


కిట్లు అందిస్తున్న ఇల్లెందు మార్కెట్ ఉద్యోగులు

‘యువత మేలుకో’..

కూసుమంచి: పాలేరులో వరద ముంపునకు గురైన పలువురు బాధితులకు గ్రామానికి చెందిన యువత మేలుకో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర వస్తువులను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు శీలం రామకృష్ణ ఆధ్వర్యంలో సభ్యులు దాతల సహకారంతో సమకూర్చిన కిట్లను బాధితులకు అందజేశారు.


నిత్యావసరాలను అందజేస్తున్న సభ్యులు

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..


బియ్యం పంపిణీ చేస్తున్న కందాల ఉపేందర్

ఖమ్మంరూరల్: మండలంలోని రాజీవ్‌గృహకల్పలో వరద బాధితులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 350 కుటుంబాలకు 13 రకాల సరుకులు పంపిణీ చేశామన్నారు. కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు. పెదతండాలోని నక్కలగడ్డవీధి, కేబీఆర్‌నగర్ కాలనీ, సాయిప్రభాత్‌నగర్‌లలో బాధిత కుటుంబాలకు యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేశ్‌నాయక్ 150 కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. హఫీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు పి.సతీశ్‌కుమార్ సౌజన్యంతో ఒక్కో కుటుంబానికి పది రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. జలగంనగర్‌లోని వరద బాధితులకు కందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి సోమవారం నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. బెల్లం వేణు పాల్గొన్నారు.

విద్యారణ్య ఆధ్వర్యంలో

ఖమ్మంసహకారనగర్: నగరంలోని ముస్తఫానగర్‌లోని విద్యారణ్య హైస్కూల్ ఆధ్వర్యంలో మున్నేరు ముంపు బాధితులకు సోమవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎం.పాపారావు, వైస్ చైర్మన్ శీలం నాగరాజు, కరస్పాండెంట్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

అండగా పలు సంస్థలు


తిరుమలాయపాలెం: సరుకులతోపాటు చీరలు పంపిణీ చేస్తున్న బ్రహ్మకుమారీలు

తిరుమలాయపాలెం: రాకాసితండా వాసులను ఆదుకునేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. ఖమ్మం బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు నిత్యావసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. ఖమ్మం హెచ్‌సీఎల్ యూత్ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన నిత్యావసరాలను అందించారు. బీకే అరుణ, శైలజ, బీకే గీత, ఉదయశ్రీ, జక్కుల రాజేశ్, నాగేంద్ర, రాఘవ, సూర్యా, వివేక్, వాసు, వెంకట్, సైదులు, నరేంద్ర, హరి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ఖమ్మంమామిళ్లగూడెం: వరద బాధితుల్లోని పద్మశాలి కుటుంబాలకు ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, అప్పం శ్రీనివాస్, రమేశ్, బాలరాజు, నగేశ్, కొండా పద్మ, విజయశాంతి, ఉదారి మాధవి, జల్లా వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు, భిక్షం, సురేశ్, రచ్చ రామారావు, ఉదారి తేజ, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం బేబీమూన్ స్కూల్ 1993–94 పూర్వ విద్యార్థులు (ఎన్ఆర్ఐ) బొక్కలగడ్డ, మంచికంటినగర్ బాధితులకు దుప్పట్లుతో పాటు నిత్యావసరాలు కిట్లు పంపిణీ చేశారు. కమర్తపను శ్రీధర్, మల్లికార్జున్, శ్రీరాం, సైదులు, రామకృష్ణ, సమీ, వెంకటకిషన్, శేషగిరి, గౌస్‌పాషా, నరేశ్, సురేశ్ పాల్గొన్నారు. బీఆర్ అంబేద్కర్ ప్రజా సవక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముంపునకు గురైన రామన్నపేటకు చెందిన బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దారా ఎర్రగంగాధర్, నామ ఏసురత్నం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న పద్మశాలి సంఘం బాధ్యులు

తిరుమల ట్రస్ట్ ఆధ్వర్యంలో..

కామేపల్లి: ఖమ్మం పట్టణంలో మున్నేరు వరద బాధితులకు ముచ్చర్ల గ్రామానికి చెందిన తిరుమల ట్రస్ట్ సేవా సంస్థ నిర్వాహకుడు చల్ల తిరుమల్‌రావు రూ.50 వేల విలువైన నిత్యావసర సరుకులను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సాయి, నాగరాజు, ఉపేంద్ర, చిరంజీవి పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి


మాట్లాడుతున్న యర్రా శ్రీకాంత్

ఖమ్మంమయూరిసెంటర్: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వచ్చిన వరదలతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి తగిన పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ కోరారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ టూటౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాలు వరదలతో నష్టపోయాయయని, వందలాది ఇళ్ల నేలమట్టం అయ్యాయని, సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. పూర్తిగా నీటమునిగి దెబ్బతిన్న ఇళ్లకు రూ.3 లక్షలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వై.విక్రమ్, డి.తిరుపతిరావు, బోడపట్ల సుదర్శన్, వెంకన్నబాబు, భద్రం, హుస్సేన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

ఖమ్మంమామిళ్లగూడెం: మున్నేరు వరద ప్రాంత వాసులకు హిస్సాన్ (హెల్త్, ఎన్విరాన్‌మెంట్ సోషల్ సొసైటీ ఫర్ ఆల్‌నేషన్స్) ఎన్జీఓ, ఖమ్మం వెల్ఫేర్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, కరుణగిరి తదితర ప్రాంతాల్లో వెయ్యి మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో షాకిర్, సాజిద్, అక్బర్, సమద్, రషీద్, సద్దామ్, అమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మా గోడు ఆలకించండి..

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్యకాలనీలో రహదారి అధ్వానంగా ఉందని స్థానికులు ఆందోళన చేపట్టారు. సోమవారం బురదమయంగా మారిన రహదారిపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు, కాకామాను మల్లికార్జున్, గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు, ఈడబోయిన వెంకన్న, దొండా వెంకన్న, గుగులోత్ స్వామి నాయక్, భూక్యా బాలాజీ, మారిశెట్టి విజయదుర్గ, రమణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముంపు ప్రాంతాల్లో దొంగల హల్‌చల్

ఖమ్మంమయూరిసెంటర్: మున్నేరు పరీవాహక వరద ముంపు ప్రాంతాల్లో బాధితులను దొంగల భయం వెంటాడుతోంది. ఒకవైపు బాధితులు తమ పనిలో ఉండగా.. దొంగలు అక్కడి సామగ్రిని తస్కరించడంలో చాకచక్యం చూపుతున్నారు. వరద ప్రభావంతో అనేక ఇళ్లు కూలిపోగా.. కొన్ని ఇళ్లు దెబ్బతిన్నాయి. బాధితులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇళ్లను శుభ్రం చేసుకోవడం, సామగ్రిని సదరుకోవడం చేసుకుంటున్నారు. రాత్రి సమయాల్లో పడుకోవడానికి వీలు లేకపోవడంతో పునరావాస కేంద్రాలకు వెళ్తున్నారు. ఇక కొంతమంది మాత్రం అక్కడే ఉంటున్నారు. ఎవరూ లేని ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్న దొంగలు రాత్రి 10.30 దాటిన తర్వాత టెంపో వాహనాలతో కాలనీల్లోకి వచ్చి ఇంటి సామగ్రి, దర్వాజాలు, కిటికీలు, ఫ్యాన్లు, ఇన్వర్టర్లు, ఇలా అక్కడ ఏది దొరికితే అది వాహనంలో వేసుకుని వెళ్తున్నారు. మోతీనగర్ ప్రాంతంలో ఆదివారం రాత్రి ఇదే తరహాలో టెంపో తీసుకొచ్చి ఓ ఇంటి తలుపులు, దర్వాజాలు, మరో ఇంట్లో ఇన్వర్టర్ అపహరించారు.

12 జీపీల్లో సీపీఎం పోటీ

నేలకొండపల్లి: త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీకి సీపీఎం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా మండలంలోని 32 జీపీల్లో 12 చోట్ల పోటీ చేయనున్నట్లు సీపీఎం నాయకుడు మందడపు మురళీకృష్ణ పేరుతో లేఖ విడుదలైంది. ఇందులో అనాసాగారం, నేలకొండపల్లి, నాచేపల్లి, చెరువుమాధారం, సుర్దేపల్లి, చెన్నారం, బోదులబండ, మండ్రాజుపల్లి, రాజేశ్వరపురం, మోటాపురం, కోరట్లగూడెం, ఆరెగూడెం ఉండగా, మిగతా చోట్ల కలిసొచ్చే పార్టీలతో ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: ముదిగొండ మండలం గోకినేపల్లికి చెందిన కౌశిక్ (29) సోమవారం ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆయన ఎలుకల మందు తాగిన విషయాన్ని స్నేహితులు గమనించి నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉంది.

డీజే పెడితే బైండోవర్

నేలకొండపల్లి: వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని ఎస్ఐ పి.సంతోష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన డీజేల యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్లతో సమావేశమై సూచనలిచ్చారు. నిబంధనలు అతిక్రమించి మండపాల వద్ద డీజేలు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాకుండా ముందస్తుగా బైండోవర్ చేస్తామని తెలిపారు.

కొనసాగుతున్న ఉత్సవాలు


గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నగరంలోని 58వ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో శెట్టి రంగారావు, సత్యవతి, నాగేశ్, రాజ్యలక్ష్మి దంపతులతోపాటు తాళ్లూరి సోమయ్య, ఆకుతోట ఉపేందర్, నాంపల్లి శంకరయ్య, మాధవరావు, భాస్‌సింగ్, వేణు, శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సరిపోదా శనివారం
వినోద	దగ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైం
సాయిరాం	ఉరుకు పటేల
ఆదిత్య	ఆయ్
శ్రీనివాస	35 (2024)

సీఎస్ సినీ గెలాక్సీ కమిటీ కుర్రోళ్లు, డిమాంట్ కాలనీ–2

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	38	బచ్చలికూర	4
వంకాయ	50		20
బెండకాయ	46	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	40	చుక్కకూర	3
బోడ కాకర	160		20
బీర	60	తోటకూర	3
దొండ	56		20
పొట్లకాయ	46	గోంగూర	5
చిక్కుడు	110		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	38	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		40
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	56		20
క్యాప్సికం	66	-ఖమ్మం వ్యవసాయం	

మావో సిద్ధాంతాన్ని అధ్యయనం చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: చైనాలో విప్లవాన్ని సాధించిన మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు మావో జెడాంగ్ సిద్ధాంతాన్ని అధ్యయనం చేసి, సమ సమాజ స్థాపన కోసం ముందుకు సాగాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మావో 48వ వర్ధంతిని మాస్‌లైన్ ఆధ్వర్యంలో సోమవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన చైనాలో నూతన తరహాలో విప్లవాన్ని సాధించేందుకు కృషి చేసిన మావో ఆలోచనా విధానం అనుసరణీయమని, మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల సిద్ధాంతం వెలుగులో చైనాలో విప్లవానికి మావో సారథ్యం వహించారన్నారు. మోదీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజలు, కార్మిక వర్గం, రైతులపైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫాసిస్ట్ ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మోదీ ప్రభుత్వ పాలనపై ప్రజలు పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో టి.ఝాన్సీ, శ్రీనివాస్, మందా సురేశ్, బల్లేపల్లి వెంకట్, సత్తార్, చిలకల నరసింహారావు, టి.లక్ష్మణ్, జి.ప్రసాద్, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

జర్నలిస్ట్ సమ్మయ్య మృతికి నివాళి


ఆర్థికసాయం అందజేస్తున్న ఆదినారాయణ

ఖమ్మంసహకారనగర్: జర్నలిస్టు అబ్బుగాని సమ్మయ్య (48) మృతి తీరని లోటని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మయ్య సోమవారం మృతి చెందగా వారు నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆదినారాయణ, రవి మాట్లాడగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేశ్‌బాబుతోపాటు కొరకొప్పుల రాంబాబు, గోపి, ముత్యాల కోటేశ్వరరావు, జీవన్‌రెడ్డి, చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, యలమందల జగదీశ్, వెంకటకృష్ణ, సాయి, రవీందర్, లక్ష్మణ్, ప్రసాద్, శివ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తే ఫలితం

నేలకొండపల్లి: వర్షాలు, వరద కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మైనింగ్ ఏడీ ఆర్.సాయినాథ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇటీవల వరదతో ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది ఎదురు కాకుండా అన్ని శాఖల అధికారులు కృషి చేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగించాలని తెలిపారు. అయితే, వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు అన్ని శాఖల ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు, ఎంపీడీఓ ఎం.ఎర్రయ్య, ఎంపీఓ సీహెచ్ శివ, ఎస్ఐ పి.సంతోష్, వివిధ శాఖల ఉద్యోగులు ఆర్.సునీత, అశోక్‌రాణి, నరేశ్, అరుణకుమారి, ప్రసాద్, వీరన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మైనింగ్ ఏడీ సాయినాథ్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న సైదులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్ వైఎస్ఆర్‌నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలను సోమవారం కార్పొరేటర్ లకావత్ సైదులు లబ్ధిదారులకు అందించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు మేరకు మంజూరైన వాటిని లబ్ధిదారులకు అందించినట్లు సైదులు వివరించారు. అబ్రహం, యాకూబ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘నా ఖమ్మం కోసం నేను’కు విశేష స్పందన


ముజ్జుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన డ్రమ్ములో చీర వేస్తున్న మహిళ

నేలకొండపల్లి: ఖమ్మం వరద బాధితులను ఆదుకునేందుకు కలెక్టర్ సూచనతో ‘నా ఖమ్మం కోసం నేను’ పేరిట చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన వస్తోంది. మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన 90 వినాయక మండపాల వద్ద ప్రత్యేక డ్రమ్ములు ఏర్పాటు చేయడంతో స్థానికులు అందులో వస్త్రాలు, నగదు, ఇతర సామగ్రి వేస్తున్నారు. బాధితులను ఆదుకునేందుకు తమవంతుగా సాయం అందిస్తున్నారు.

ఘనంగా కాళోజీ జయంతి

ఖమ్మంసహకారనగర్: నగరంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవీ నాగేశ్వరరావు, ఎస్.విజయ్ తదితరులు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మనోహర్‌రాజు, సంధ్యారాణి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నేతలు

షరతులు లేకుండా అమలు చేయాలి


మాట్లాడుతున్న బండి రమేశ్

తిరుమలాయపాలెం: షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలాయపాలెంలో సీపీఎం మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులందరూ పంట నష్టపోయారని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బుగ్గవీటి సరళ, షేక్ బషీరుద్దీన్, శ్రీను, తుళ్లూరు నాగేశ్వరరావు, బింగి రమేశ్, అంగిరేకుల నరసయ్య, వీరన్న, పుష్పవతి, సుగుణమ్మ, మహేందర్, ప్రసాద్, వీరభద్రం, దొండే నిర్మల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలి

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు, కొక్కిరేణి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలతో తెగిపోయిన రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ వాహనదారులు గమనించి ప్రయాణం సాగించాలని మండల ఎస్ఐ కూచిపూడి జగదీశ్ తెలిపారు. వరద తాకిడితో కోతకు గురైన సుబ్లేడు రహదారిని పరిశీలించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.



హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ

పేరుకున్న చెత్తతో దుర్గంధం

వరద ముంపు ప్రాంతాల్లో తొలగించిన చెత్తాచెదారాన్ని నయాబజార్ సమీపాన బైపాస్‌కు వెళ్లే రోడ్డు పక్కన ఖాళీ ప్రదేశాల్లో పడేశారు. భరించలేని దుర్వాసన వస్తోందని, దీంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

–స్టాఫ్ ఫొటోగ్రాఫర్

